## ఎన్నో సిటీ బస్సులు వస్తున్నాయి, పోతున్నాయి. కాని తను ఎక్కవలసిన సిటీ బస్సు ఇంకా రాదేం?



# నిట్టూర్చిన నిజం

'జటిన'

*నేరానికి నిజానికి మధ్య సంబంధం ఎలా వుంటుంది?*

పళ్ళు పటపటా నూరాడు ప్రకాశం. ఆ పదిహేను నిముషాల్లో అతను పళ్ళు నూరడం ఇది పదోసారి కాబోలు. అతనికి కళ్ళు బైర్లు కమ్ముతున్నట్లుగా వుంది.

ఓ సిగరెట్టు కాలిస్తే- సిగరెట్టు కొంటే బస్సు టిక్కెట్టుకు చిల్లర సరిపోతుందా? జేబులో చిల్లర చూసుకున్నాడు. ప్రక్కనే వున్న కిళ్ళీషాపులో సిగరెట్టుకొని ముట్టించాడు. ఒక్క దమ్ము లాగగానే కొద్దిగా రిలీఫ్ అనిపించింది.

ఛీ! వెధవ బ్రతుకు. సిగరెట్టుకీ. సిటీ బస్సు టికెట్టుకీ కూడా డబ్బులు వెదుక్కోవలసిన గతి పట్టింది. మళ్ళీ ఈ బ్రతుక్కి ఓ గర్ల్‌ఫ్రెండ్, దానికో బర్త్‌డే. ఆ బర్త్‌డేకి ప్రెజెంటేషన్ కొందామనే ఐడియా. జేబులు ఖాళీ అయినా అయిడియాలు మటుకు అన్నీ కాస్ట్లీయే. మింగ మెతుకు లేదు అన్నట్లుగా వుంది. ఇంకోసారి పళ్ళు పటపటా నూరాడు ప్రకాశం.

హుఁ! ఆ రాంబాబుగాడికి ఎంత పొగరు? నిన్న మొన్నటిదాకా కొత్త సినిమా వస్తే చాలు తన చుట్టూ కుక్కలా తిరిగేవాడు. అలాంటిది.... ఈ రోజు....ఓ అయిదు అప్పంటే ఇవ్వరా....అంటే లేదు పొమ్మంటాడా? పైగా నీతులు చెపుతున్నాడు. వెధవ! బోడి ఉద్యోగం ఒకటొచ్చిందనేగా వాడికా పొగరు! ఎలాగైనాసరే వాడి పొగరణచాలి!

మళ్ళీ పళ్ళు నూరబోయాడు ప్రకాశం. అంతలోనే సిటీ బస్సు రావడంతో సిగరెట్టు పారేసి బస్సువంక పరుగెత్తాడు. గోల. అరుపులు. తొక్కిసలాట. ఎలాగోలా ఎక్కి నుంచున్నాడు. మళ్ళీ మెదడులో ఆలోచనలు ఈగల్లా ముసురుకున్నాయి.

ఇంకో నెలదాకా డబ్బు పంపడానికి వీలవదని ఉత్తరం వ్రాశాడు అన్నయ్య. పోయిన నెల అద్దె ఇవ్వమని ఇంటాయన పీడిస్తుంటే తన దగ్గర ఉన్న డబ్బంతా ఇచ్చేశాడు. ఇప్పుడు లతకి ప్రెజెంటేషన్ కొందామంటే తన దగ్గర పైసాలేదు కాళ్ళరిగేట్లు తిరిగినా ఎక్కడా అప్పు పుట్ట లేదు. ఎలా?

"ముందుకు జరగండి. చోటుందిగా" అన్నాడు ప్రకాశం వెనక వున్నవ్యక్తి వెనక్కి తిరిగి చూశాడు. ఎవరో సిల్కు లాల్చీ.

"చోటుంటే మీరే ముందుకు రండి" అన్నాడు ప్రకాశం పొగరుగా. ఆ వ్యక్తి ఒక్క క్షణం ప్రకాశంవంక తీక్షణంగా చూసి ముందుకు వచ్చి నిలుచున్నాడు. సెంటు వాసన గుప్పుమంది. అతనివంక పరీక్షగా చూశాడు ప్రకాశం. సిల్కు లాల్చీ. గ్లాస్కో పంచె. మెళ్ళో బంగారు చైను. ఈ మహానుభావుడికి సిటీబస్సు ఎక్కి నిలబడాల్సిన ఖర్మేం పట్టిందో? హాయిగా ఏ ఆటో మీదో వెళ్ళొచ్చుగా.

అప్రయత్నంగా ఆ లాల్చీ జేబువంక

చూశాడు ప్రకాశం. అంతే, అతని దృష్టి అక్కడే ఆగిపోయింది. వంద రూపాయల నోట్లు మూడు కాబోలు, ఎప్పుడు బయటకు వచ్చేద్దామా అన్నట్లుగా జేబులో నుంచి తొంగి చూస్తున్నాయి. తన జేబులో ఉన్న ముప్ఫయి పైసలు ఎప్పుడు అయిపోతాయో అని తను భయపడుతుంటే మూడు వందల రూపాయలు పోతే పో నీ లే అన్నట్లుగా ఈ మహానుభావుడున్నాడు. నవ్వొచ్చింది ప్రకాశానికి. ఆ సిల్కులాల్చీతో "డబ్బు జాగర్త నాయనా" అని చెబుదామనుకున్నాడు. అంతల్లో మరో ఆలోచన అతనికి మెదడులో తళుక్కుమని మెరిసింది.

ఆ మూడు వందలూ మెల్లిగా లాగేస్తే..; ప్రకాశం గుండె స్పీడుగా కొట్టుకోవడం మొదలుపెట్టింది. ఛ. తప్పుకదూ! మరోసారి ఆ జేబు వంక చూశాడు. మూడు నోట్లు ముచ్చటగా మడతపెట్టబడి ముద్దొస్తూ వున్నాయి. తప్పేముంది? ఇలాంటి వందలు ఈయన దగ్గర ఎన్నున్నాయో? అందులో ఓ మూడు పోతే ఆయన కొచ్చే నష్టం ఏముంది? కాని ఆ మూడొందలతో తనకు ఎన్ని అవసరాలు తీరుతాయి. లతకి మంచి శారీ ప్రెజెంట్ చేయొచ్చు. ఆ రాంబాబుగాడి కళ్ళెదుటే లతతో సినిమాకి వెళ్తే దెబ్బకి వాడి పొగరణిగిపోతుంది. ఒక్క సినిమా ఏం ఖర్మ. రోజు కో సినిమా చొప్పున ఈ నెలలో వరుసగా ముప్ఫయి సినిమాలు చూసేయొచ్చు.

చుట్టూ ఉన్నవారిని చురుకుగా చూశాయి ప్రకాశం కళ్ళు. బస్సంతా క్రిక్కిరిసిపోయి వుంది. ఎవరి గొడవలో వాళ్ళున్నారు. ఇదే మంచి అవకాశం. మళ్ళీ సిల్కు లాల్చీ కదిలిపోయిందంటే వీలవదు.

ప్రకాశం చెయ్యి మెల్లగా పైకి లేచింది. అతని గుండె దడ హెచ్చిపోయింది. చొక్కా చెమటతో తడిసిపోయి వీపు కంటుకుపోయింది. వణుకుతున్న అతని చెయ్యి మెల్లిగా సిల్కులాల్చీ జేబు దగ్గరకు చేరింది. చూపుడు వేలు, మధ్యవేలు మరింత మెల్లగా జేబులోకి దూరాయి.

అంతలో ఎవరిదో చేయి ప్రకాశం భుజంమీద పడింది. షాక్ తిన్నట్లుగా చేయి వెనక్కు లాగేసుకున్నాడు ప్రకాశం. అతని గుండె ఒక్కక్షణం ఆగిపోయి మళ్ళీ స్పీడుగా కొట్టుకోవడం మొదలుపెట్టింది. అప్రయత్నంగా వెనక్కి తిరిగి చూశాడు. వెనక ఉన్నతను ఏదో అంటున్నాడు. ప్రకాశం చెవుల్లో హోరు అతను ఏమంటున్నాడో ప్రకాశానికి విన్పించలేదు. కళ్ళప్పగించి అలాగే చూస్తూ ఉండిపోయాడు.

సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ ఆవాసః క్రియతాం గాంగే, పాపహారిణి వారిణి
స్తనద్వయే తరుణ్యావా, మనోహారిణి హారిణి

జీవించి వున్నందుకు పాపహరమైన గంగా నదీ జలాలలో నయినా వుండాలి, లేదా మనోహరమైన తరుణీ స్తనమండల మందయినా వసించాలి.

కంఠస్థం చేయాలి

"పైమెంతయిందండీ?" అన్నాడతను మరోసారి గట్టిగా.

"ట.... టయిమా.. ప.. పది, అహ, పదకొండుంబావు" అన్నాడు ప్రకాశం.

ఇంతలో ఏదో స్టాప్ వచ్చింది. చాలా మంది దిగిపోయి మళ్ళీ అంతమందీ ఎక్కేశారు. సిల్కులాల్చీ వ్యక్తి ముందుకు జరిగాడు. ప్రకాశం వెనక వున్న వ్యక్తి కూడా ముందుకు వెళ్ళి నుంచున్నాడు. చాలామంది తనను దాటి ముందుకు వెళుతున్నా ప్రకాశం మటుకు వణుకుతున్న కాళ్ళతో అక్కడే నిలబడిపోయాడు. అతని మెదడు మళ్ళీ పనిచేయటం మొదలుపెట్టింది.

అమ్మో! ఎంత ప్రమాదం తప్పింది? తను ఇంత తెలివితక్కువగా ఎలా ప్రవర్తించాడు? ఇంత రష్‌గా వున్న బస్సులో ఎదుటివాడి జేబులో డబ్బు తీయడమే! దొరికిపోతే ఎంత అవమానం. తను మళ్ళీ తల ఎత్తుకు తిరగగలిగేవాడా!

బస్సు మరో స్టాప్ దగ్గర ఆగింది. కండక్టర్ వచ్చి ప్రకాశానికి టికెట్ ఇచ్చి "ముందుకు జరగండి సార్" అన్నాడు. కొద్దిగా ముందుకు జరిగి నిలుచున్నాడు ప్రకాశం.

ఇక జన్మలో ఎప్పుడూ ఎదుటివాడి డబ్బు తీయకూడదు. ఛీ! తనకీ మధ్య అన్నీ ఇలాంటి ఆలోచనలే వస్తున్నాయి. లతతో పరిచయం అయినప్పటినుంచి తనకు ఖర్చులు మరీ ఎక్కువయిపోయాయి. ఇక గుడ్‌బై చెప్పేయడం చాలా మంచిది.

(రు. 5000/-ల ఆకర్షణీయ బహుమతులు) ఎంట్రీ ఫీజు లేదు

ఈ సంవత్సరపు గొప్ప ఆఫర్

బహుమతులు : వాచ్, కెమెరా, టేపురికార్డర్, రికార్డ్‌ప్లేయర్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ (మా అభీష్టంపై ఏదో ఒక బహుమతి.) కన్సొలేషన్ లేక మూడవ బహుమతి : అమెరికన్ డిజైన్ లేక ఆర్ట్ సిల్క్ ప్రింటెడ్ చీర రు. 60/- మాత్రమే. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానం ఖాయమైనది మరియు న్యాయరీత్యా చట్టబద్ధమైనది మరియు ఇది ముఖ్యమైన షరతుగల పోటీ. లేకపోతే దయచేసి పోటీలో పాల్గొనవద్దు.

| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

21
సహాయమునకు

నిబంధనలు : తెల్లకాగితంపై నమూనాలో ఇవ్వబడిన రీతిగా గళ్ళుగీసి 4 నుండి 12 వరకు గల అంకెలను ఒకసారి మాత్రమే వాడి ఎటు కూడినా మొత్తం 24 రావలయును. 2. బహుమతి గెలిచినవారు పోస్టేజి, ప్యాకింగ్ మొదలగు ఫీజులు చెల్లించుటకు తెలియపర్చబడును. 3 ఒకకుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. 4. మా కార్యాలయమునకు మొదటగా ఎంట్రీకు స్పెషల్ బహుమతి ఇవ్వబడును. 5. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో మాత్రమే పంపండి. వివాదములు అలీఘర్ జ్యూరిస్‌డిక్షన్‌లో మాత్రమే.


ఆఖరి పోస్టింగ్ తేదీ : 23-5-78

ATLAS TEXTILES (AJS-24) P. B. No 95, ALIGARH-202001.

గా థా వ ళి :

# నైజాం నవాబు-వెన్న డబ్బాలు

డాటియా మహారాజు, నైజాం నవాబు ఉస్మాన్ అలీఖాన్ చాలా స్నేహంగా ఉండేవారు. డాటియా వెన్నకు చాలా ప్రసిద్ధి. నైజాం నవాబు డాటియా మహారాజును, కొన్ని డబ్బాల వెన్న పంపించమని అడిగాడు. డాటియా మహారాజు 144 డబ్బాల శ్రేష్టమైన వెన్న పంపించాడు. నైజాం నవాబు సంతోషించి, తమ గోదాముల్లో వాటిని భద్రపరచమని ఆజ్ఞాపించాడు. దానిని రెండు సంవత్సరాలపాటు గోదాములో ఉంచినందుకు చెడిపోయి, కంపు కొట్టసాగింది. ఈ విషయం నవాబుకు తెలియచెయ్యటానికి ఎవరికీ ధైర్యం లేకపోయింది.



చివరకు ప్రధాన మంత్రి సాలార్ జంగ్ ఈ విషయం నవాబుకు తెలియచేశాడు.

వెంటనే హైదరాబాద్ పోలీసు స్టేషను ప్రధానాధికారిగావున్న రెడ్డిని నవాబు పిలిపించాడు. అది ఎలాగూ మనుషులు వాడటానికి పనికిరాదు కాబట్టి, దేవాలయాలలో దీపాలు పెట్టటానికి దేవాలయాలకు అమ్మి రమ్మని రెడ్డిని పంపించాడు నవాబు. రెడ్డికి నవాబు విషయం బాగా తెలుసు కాబట్టి, ఆ వెన్నను తీసుకువెళ్ళి మురుగు కాలవలో పారేసి, కొంత సేపు తర్వాత నవాబు దగ్గరకు వచ్చి, దానిని 201 రూపాయలకు అమ్మివేశానని, తన స్వంత డబ్బుతీసి నవాబుకు యిచ్చాడు. వెంటనే ఆ డబ్బు నవాబు బ్యాంకు అకౌంటులో జమకట్టబడింది.

సేకరణ : శ్రీనివాసులురెడ్డి

ఇంతలో బస్సు ముందువైపు కలకలం బయలుదేరింది. ఎవరో ఏదో గట్టిగా అరుస్తున్నారు. తల పైకెత్తి తొంగి చూశాడు ప్రకాశం. అరె! ఆ సిల్కులాల్చీ మనిషి జేబులు వెదుక్కుంటున్నాడు.

"ఏమయిందండి?" కండక్టరు ఎంక్వయిరీ.

"నా డబ్బు, మూడు వందలు, ఈ జేబులోనే వుంచాను. ఇప్పుడు లేవు. ఎవరో.... ఎవరో కొట్టేశారు."

"సరిగ్గా చూడండి, ఇంకో జేబులో పెట్టారేమో!"

"లేదు, కండక్టర్, ఈ జేబులోనే పెట్టాను. ఇవతల జేబులో ఏడు వందలు, ఈ జేబులో మూడు వందలు. ఓ పావు గంట ముందే బ్యాంక్‌లోంచి వెయ్యి రూపాయలు తీసి, సామాన్లు కొన్ని తీసుకుందామని మూడు వందలు ఈ జేబులో వుంచాను. ఇప్పుడు లేవు."

"మీరు బస్సెక్కినప్పుడు డబ్బు మీ జేబులోనే వుందా?"

"వుంది కండక్టర్ నాకు బాగా జ్ఞాపకం వుంది. కండక్టర్" ప్లీజ్, బస్సు ఆపు చేయించు. ఆ డబ్బు ఇప్పుడే బ్యాంకులోంచి తీశాను. పది వందల రూపాయల నోట్లు, క్రొత్తవి - నంబర్లుకూడా వరుసగా వున్నాయి. ఆ డబ్బు ఇక్కడే ఎవరో తీశారు. ప్లీజ్ కండక్టర్, ఇక్కడ వున్న వారిని చెక్ చేయించు ప్లీజ్" అతను చాలా కంగారుగా మాట్లాడుతున్నాడు.

ఓ నిముషం ఆలోచించాడు కండక్టర్.

"మీరేం కంగారుపడకండి సార్. ఇంకో స్టాప్ దాటిన తరువాత పోలీస్ స్టేషన్ వస్తుంది. అక్కడ రిపోర్ట్ ఇద్దాము" అని "డ్రైవర్! బస్సును ఎక్కడా ఆపకుండా తిన్నగా పోలీస్‌స్టేషన్‌కు పోనియ్" అన్నాడు కండక్టరు.

బస్సు నెక్స్ట్ స్టాప్‌లో ఆగకుండా ముందుకు వెళ్ళిపోయింది. అప్పటి దాకా తమాషా చూస్తున్న ఒకతను "ఇదెక్కడి గొడవయ్యా బాబూ! నేనిక్కడ దిగిపోవాలే" అన్నాడు.

"అదే మీ డబ్బు అయితే అలాగంటారా సార్. ఓ అయిదు నిముషాలు ఓపిక పట్టండి" అన్నాడు కండక్టర్. ఆ పెద్ద మనిషి మాట్లాడలేదు.


పోలీస్ స్టేషన్ వచ్చింది. డ్రైవర్ బస్సు ఆపాడు. కండక్టరు ఎవరినీ దిగవద్దని చెప్పి, సిల్కులాల్చీ ఆసామీతో బస్సు దిగి పోలీస్ స్టేషన్‌లోకి వెళ్ళాడు. బస్సులో అందరూ జేబు దొంగల మీద కామెంట్లు మొదలుపెట్టారు. ప్రకాశం మెదడులో మళ్ళీ ఆలోచనలు చెలరేగాయి.

ఆ డబ్బు బస్సులోనే ఎవరో కొట్టేసి వుంటారు. తనలాంటి దౌర్భాగ్యులు చాలా మంది వున్నారన్నమాట లోకంలో!

మూడు నిముషాలు గడిచాయి. ఇంతలో కండక్టర్, సిల్కులాల్చీ ఆయన, మరో ఇద్దరు కానిస్టేబుల్స్ బస్సు దగ్గరికివచ్చారు. కండక్టరు బస్సు ఎక్కి,

"మీ రందరూ ఏమీ అనుకోక ఇంకో పది నిముషాలు ఓపిక పట్టండి. కనీసం

## కార్ట్యూనిస్టు పదాలు



ఆయన సంతృప్తి కోసమన్నా మిమ్మల్నందర్నీ ఒకసారి చెక్ చేయాలి" అన్నాడు. కానిస్టేబుల్స్ ఇద్దరూ కలిసి బస్సుముందు వైపు నుంచి ప్రయాణీకులందర్నీ చెక్ చేయడం మొదలుపెట్టారు.

బస్సు చుట్టూ పెద్ద గుంపు గుమిగూడింది. ప్రకాశం బస్సు ముందు వైపుకు వెళ్ళి అందరితోపాటు వింత చూడసాగాడు.

ఈ రోజు తన అదృష్టం బాగుంది. ఎంత గండం గడిచిపోయింది! ఆ మూడు వందలూ తనే తీసి వుంటే ఇప్పుడు తన పరిస్థితి ఎలా ఉండేది! మైగాడ్! ఇంతకీ ఆ డబ్బు ఎవరు తీసి వుంటారు?

బస్సులో వున్నవారివైపు పరిశీలనగా చూశాడు ప్రకాశం. అందరి దృష్టీ కానిస్టేబిల్స్ పైనే వుంది. వారు అందరినీ జాగ్రత్తగా చెక్ చేసుకుంటూ వస్తున్నారు. ప్రకాశం వంతు వచ్చింది. షర్ట్ పాకెట్ లోంచి చిల్లర తీసి చూపించాడు ప్రకాశం. ఎడమ వైపు ప్యాంట్ జేబులో నుంచి కర్చీఫ్ తీశాడు. కుడివైపు పాకెట్‌లో చేయి పెట్టాడు.

అరె! తన జేబులో కాగితాలున్నాయేమిటి? అప్రయత్నంగా వాటిని పైకి లాగాడు ప్రకాశం. ముచ్చటగా మడత పెట్టబడిన మూడు వంద రూపాయల నోట్లు. ముద్దొస్తూ వున్నాయి ప్రకాశం చేతిలో. ప్రకాశం చుట్టూ ప్రపంచం గిరిగిరా తిరగడం మొదలుపెట్టింది.

*　　　*　　　*

గదిలో మంచంమీద శవంలా పడి వున్నాడు ప్రకాశం. రెండు రోజులనుంచి అతనికి తిండిలేదు. పోలీస్ స్టేషన్‌లో ఏవో కాయితాలమీద సంతకం పెట్టడం మూడు రోజుల తరువాత కోర్టుకు రమ్మని చెప్పడం అతనికి లీలగా గుర్తున్నాయి. కళ్ళు మూసినా, కళ్ళు తెరిచినా అతనికి ఒకటే దృశ్యం కనబడుతోంది. ఇద్దరు పోలీసులు చెరొక రెక్కా పట్టుకొని పోలీస్‌స్టేషన్ లోనికి తీసుకువెళ్తుంటే చుట్టూ మూగిన జనం తనవైపు చూసిన ఆ చూపులు.... ఓహ్....ఈ జన్మలో మరచిపోగలడా? రేపు కోర్టులో బోనెక్కి ఎలా నిలుచోగలడు? అసలు ఎందుకిలా జరిగింది? తనేం నేరం చేశాడని తనకింత శిక్ష? ఆ పాడు ఆలోచన వచ్చినందుకే తను శిక్ష అనుభవించాలా? అసలు ఆ డబ్బు తన జేబులోకి ఎలా వచ్చింది? ప్రకాశానికి తల బ్రద్దలయిపోతున్నట్లుగా అనిపించింది.

ఎవరో తలుపు తట్టిన చప్పుడయింది. ఇంకెవరు? ఆ రాంబాబుగాడే అయి వుంటాడు. నీరసంగా వెళ్ళి తలుపు తీశాడు ప్రకాశం. ఎదురుగా ఎవరో అపరి


గుప్త రోగములకు చికిత్స

మీలో యువకశక్తి నశించిందని మీరు బాధపడుతున్నారా? అయితే మా 'స్పెషల్ ధాతు పాష్టిక్ చూర్ణా"ను వాడి శీఘ్రస్ఖలనం, రాత్రి స్ఖలనం, పైల్సు మరియు అనేక రకాల దేహ లోపాలకు పూర్తి చికిత్సను పొందండి. ఒక సీసా ధర రు. 14-00 పూర్తి కోర్సు రు 35-00. స్త్రీలు కూడా వ్రాయవచ్చును. మీ ఉత్తరాలు రహస్యంగా వుంచబడును. వెంటనే వ్రాయండి. అడ్రసు :

UMA AYURVED BHAVAN,
P.o, Lal Bigha (Gaya)



దేవి పిల్స్ REGD.

వాడండి ముఖ్యంగా ఆలస్యమైన
క్రమముగాకాక పోయిన బాధతో కూడిన
లేక ఆగిపోయిన బహిష్టుకు

SEALED PACKING 10 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21



కండరాల నొప్పా?





బాధ నివారణ కోసం అయొడెక్స్ రుద్దటం అవసరం

ఇతర ఆయింట్‌మెంట్స్ మీకు బాధనుంచి ఉపశాంతిని ఇయ్యవచ్చు. అయొడెక్స్ ఉపశాంతిని యిస్తూ, బాధను నివారిస్తుంది. దీనిలో అయొడిన్ ఉంది గనక.

కండరాల నొప్పులకూ, కీళ్ళ నొప్పులకూ ఒకే ఒక ఆయింట్‌మెంట్-అయొడెక్స్.




అయొడెక్స్-మిమ్మల్ని మళ్ళీ చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

లింటాస్-IODEX.2-75 TL

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము (బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.

డా॥ దేవర, ఫోన్ 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి,
బ్రాంచి: 9-డి, శివాజీ స్ట్రీట్, మద్రాసు-17.

నెలకు రు. 1000/-లు సంపాదించండి

ఎలక్ట్రిక్ గైడ్ రు. 1½/-; ఫొటోగ్రఫీ రు. 5/- టైలరింగ్ & కటింగ్ గైడ్ రు 6/-; 100 బొమ్మలతో వివాహజీవితం రు. 6/- 88 బొమ్మలతో మెడికల్ సెక్స్ గైడ్ రు. 8/- డ్రాయింగ్ & పెయింటింగ్ రు. 8/-; 350 ఎంబ్రాయిడరీ డిజైన్స్ రు. 8/-; 300 కాటేజి ఇండస్ట్రీ గైడ్ రు. 12/- సబ్బు తయారీ రు. 5/- ప్రతి దానికి రు. 1.50 పోస్టేజి

ILFA BOOK DEPOT (AJ)
25, Rafatganj, Aligarh,

ఉచితము ఉచితము ఉచితము

తెల్ల మచ్చలు

మా వైద్యము ద్వారా తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. మా వైద్యము ఎంత సఫలమైనదో పరీక్షచేసి చూడండి. రోగ వివరములు మాకు వ్రాసి ఒక ప్యాకెట్టు మందు ఉచితంగా తెప్పించుకోండి.

తెల్ల వెంట్రుకలు

పొగడ్త కాదు, మా ఆయుర్వేద తైలము వాడుటవలన వెంట్రుకలు తెల్లబడుట ఆగిపోయి సమూలంగా నల్లగా మార్చును. ఈ తైలము మెదడు మరియు కండ్ల బలహీనతలకు లాభదాయకమైనది. వేలమంది ప్రజలు దీనిని వాడి, లాభము పొందియున్నారు. ఒక సీసా వెల రు. 10/- 3 సీసాల వెల రు. 28/- పోస్టేజి అదనం

MRITYUNJAY SUDHA
OWSHADHALAYA,
(A.J) (P.o) Katrisari (Gaya

చిత వ్యక్తి ప్రకాశం వయస్సే వుంటుంది. వెర్రిగా అతనివైపు చూశాడు ప్రకాశం.

"నేను........ నేను మీతో మాట్లాడాలి" అన్నాడతను తడబడుతూ.

లోపలికి వచ్చి మంచంమీద కూర్చున్నాడు ప్రకాశం. అతను ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు. అతని ముఖంలో అంతులేని ఆందోళన కనబడుతోంది. కళ్లు పీక్కుపోయి వున్నాయి.

"ఆ దొంగతనం మీరు చేయలేదని నాకు తెలుసు ప్రకాశంగారూ. అది.. అది.. దొంగను నేనే సార్. ఆ దొంగతనం చేసింది నేనే "

చెంప మీద ఛెళ్ళుమని కొట్టినట్లుగా వులిక్కిపడ్డాడు ప్రకాశం!

"అవును సార్, దొంగతనం చేసింది నేనే." అతను వణుకుతున్న కంఠంతో మెల్లిగా మాట్లాడుతున్నాడు.

"కాని.... అది.... అది నేను చెయ్యాలని చేయలేదు సార్, నన్ను మీరు క్షమించగలరా సార్" అతని గొంతు బొంగురుపోయింది. అయోమయంగా చూశాడు ప్రకాశం.

"మాది చాలా బీద కుటుంబం సార్! నాకు ఇద్దరు తమ్ముళ్ళు. ఇద్దరు చెల్లెళ్ళు. నాన్న నా చిన్నప్పుడే పోయాడు. నేను బి ఏ. పాసయ్యాను సార్. మా అమ్మ మిషను మీద బట్టలు కుట్టి ఆ డబ్బులతో నన్ను చదివించింది. కాని రాత్రింబగళ్ళు విశ్రాంతి లేకుండా పనిచేయటం మూలాన మా అమ్మకు గుండె జబ్బు వచ్చింది సార్. నెలరోజుల క్రితం హాస్పిటల్లో జాయిన్ చేశాం. బాగా ముదిరిపోయిందని, వెంటనే మందులు వాడకపోతే లాభం లేదని డాక్టర్ చెప్పాడు. కాని మందులు కొనడానికి కాదు కదా, ఇంట్లో ఖర్చులకు కూడా నా దగ్గర చిల్లిగవ్వలేదు సార్. అప్పుకోసం ఊరంతా తిరిగినా లాభం లేకపోయింది. అందుకే జీవితంలో మొట్టమొదటిసారిగా మా అమ్మ ప్రాణం కోసం దొంగతనం చేశాను.

"హాస్పిటల్ నుంచి వస్తూ మీరెక్కిన బస్సులోనే నేను ఎక్కాను. ఆ బస్సులో నా ఎదురుగుండా నిలుచున్న వ్యక్తి జేబులో వంద రూపాయల నోట్లు చూసేసరికి నా మనస్సు నాపై తిరగబడింది. ఆ డబ్బుతో అమ్మను కాపాడుకోవచ్చుననుకున్నాను, అందుకే ఆ దొంగతనం చేశాను సార్. కాని బస్సు పోలీస్ స్టేషన్ దగ్గర ఆపేసరికి పట్టుబడిపోతానేమోనని భయంవేసింది అందుకే ఆ డబ్బు పరధ్యాన్నంగా ఉన్న మి జేబులో తోసేశాను పట్టుబడిపోతానేమోనన్న భయం నాచేత అలా యించించేది.

"కాని సార్, ఎవరి కోసమైతే ఈ పని చేశానో.... ఆమె.... మా అమ్మ చచ్చిపోయింది సార్. మా అమ్మ చచ్చిపోయింది" అతను వెక్కి వెక్కి ఏడవసాగాడు.

ప్రకాశం గుండెల్లో ఎక్కడో సన్నని బాధ బయలుదేరింది. అతను కళ్ళు తుడుచుకొని ఇలా అన్నాడు:

"దేవుడు నాకు తగిన శిక్షే విధించాడు. కాని సార్ నా శిక్ష ఇంకా పూర్తికాలేదు. అందుకే వచ్చాను. నా రెండవ నేరానికి శిక్ష అనుభవిద్దామని వచ్చాను. పోలీస్ స్టేషన్ కు వెళ్ళి నా నేరం ఒప్పుకోవాలనిపించింది. పోలీస్ స్టేషన్ కి వెళ్ళి మీ అడ్రసు తెలుసుకుని ఇలా వచ్చాను సార్. నన్ను క్షమించానని ఒక్కమారు అనండి సార్."

ప్రకాశం ఏదో అందామనుకున్నాడు. కాని అతనికి నోటమాట రాలేదు.

"నాకు తెలుసు సార్. మీరు నన్ను క్షమించలేరని నాకు తెలుసు. మీరు రేపు కోర్టుకు రానక్కరలేదు. నేరం చేసింది నేనని రేపు కోర్టులో ఒప్పుకుంటాను. నా నేరానికి శిక్ష అనుభవిస్తాను "

హఠాత్తుగా లేచి గదిలోంచి వెళ్ళిపోయాడు అతను. ప్రకాశం మెదడు మొద్దుబారిపోయింది. అలా శూన్యంలోకి చూస్తూ ఎంతసేపు కూర్చున్నాడో అతనికే తెలియదు. ఒక్కసారిగా అతని మెదడు పని చేయడం మొదలుపెట్టింది.

"లేదు-అలా జరగటానికి వీల్లేదు. శిక్ష అనుభవించాల్సింది నువ్వు కాదు తమ్ముడూ, నేనే. నేరం చెసింది నేనే. నీకూ, నాకూ ఒక్కటే తేడా. నీకు అవకాశం చిక్కింది, నాకు చిక్కలేదు. నీవు చేతులతో దొంగతనం చేశావు. కాని నేను నా మనస్సుతో దొంగతనం చేశాను తమ్ముడూ, నీవు నీ తల్లి ప్రాణం కోసం చేశావు కాని.... నేను క్షణికమైన సుఖాల కోసం చేశాను. నీ నేరానికి నువ్వు శిక్ష అనుభవించావు. ఇక నా నేరానికి నేను అనుభవించాలి. నేరం చేసింది నేనే తమ్ముడూ. నేరం చేసింది నేనే.

"నేరం చేసింది నేనే" అని గట్టిగా అరుద్దామనుకున్నాడు ప్రకాశం. కాని అతని గొంతు పెగలలేదు. ★

